ఆధునిక సాంకేతిక పద్ధతులపై అవగాహన

రైతులకు అవగాహన కల్పిస్తున్న మహానంది వ్యవసాయ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి-వాల్మీకిపురం : వ్యవసాయ సాగులో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటేనే రైతులకు ప్రయోజనాలు ఉంటాయని మహానంది వ్యవసాయ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు పార్థసారథిరెడ్డి, రంజిత్, రవీంద్ర నాయక్, తులసిరెడ్డి అన్నారు. మంగళవారం ఓబులంపల్లిలో మండల వ్యవసాయ అధికారిణి హేమలత, విఎస్ఎ ఆధ్వర్యంలో గ్రామీణ వనరుల చిత్రపటం, ట్రాన్సాక్ట్ వాక్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఒ హేమలత మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ పథకంలో భాగంగా విద్యార్థులు మూడు మాసాలు వాల్మీకిపురంలో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ జి.ఎస్.పాండురంగ, కె.మాధురి, ఆర్‌బికె సిబ్బంది రేణుక, గ్రామస్థులు సహదేవ, లోకేష్, దినేష్, రమేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

సుపరిపాలన అందించాం

ఆశీర్వదించండి

సిద్ధం సభలో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

- ఏ గ్రామానికెళ్లినా అభివృద్ధి కనిపిస్తుంది
- మదనపల్లె మేమంతా సిద్ధం సభలో జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లి

సుపరిపాలన అందించామని, ఏ గ్రామానికి వెళ్లిన తమ ప్రభుత్వ అభివృద్ధి తెలుస్తుందని మరో సారి నన్ను ఆశీర్వదించండని ముఖ్యమంత్రి వైఎస్. జగన్మో హన్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మదనపల్లి టిప్పు సుల్తాన్ మైదానంలో మేమంతా సిద్ధం సభ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించామని, అందుకే ప్రజల వద్దకు వెళ్లి తన పార్టీ అభ్యర్థులకు తనకు ఓటు వేసి గెలిపించి తనను మరోమారు ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ప్రతిపక్షాలు తనను విడివిడిగా ఎదుర్కొనలేక అందరూ కలిసి ఓటమిగా అధికారం కోసం గుంపులుగా జతకట్టి ప్రజలపైకి వస్తున్నారని వీరిని తరిమి కొట్టండని పిలుపునిచ్చారు. ఓటు అడిగే హక్కు చంద్రబాబు నాయుడుకు కూటమి అభ్యర్థులకు లేదని పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న వ్యక్తిగా తనపై బాబు, దత్తపుత్రుడు పవన్ కల్యాణ్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో మూకుమ్మడిగా దాడి చేస్తున్నారన్నారు. 58 నెలల పరిపాలన తర్వాత జరుగుతున్న యుద్ధానికి మనమంతా సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఒక్క పథకం గుర్తురాని సిఎం చంద్రబాబుపేదలకు పెట్టుబడిదారులకు జరిగే కురుక్షేత్రంలో 175 అసెంబ్లీ సీట్లు, 25 పార్లమెంట్ స్థానాలు వైసిపి కైవసం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. 2019 చారిత్రత్మక తీర్పులో ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చింది మన ప్రభుత్వమన్నారు. కులం మతం జాతి పార్టీ తేడా చూడకుండా అందరికీ సమానంగా తమ బిడ్డ సంక్షేమ పథకాలు మీ ఇంటకి చేర్చి ఉంటే తనను మరోమారు ఆశీర్వదించాలని కోరారు. అధికారం కోసం తోడేళ్ల గుంపులుగా మీ దగ్గరికి వస్తున్నాయని తెలిపారు. జెండాలు జతకడంతో పాటు తప్పుడు మేనిఫెస్టో మరో మారు మోసం చేయడానికి మూడు పార్టీలు ఏకమై తమ బిడ్డపై పోటీ పడుతున్నాయని చెప్పారు. ప్రజలకు ఈ ఐదు సంవత్సరాలలో మంచి చేశామని అందుకే తమ అభ్యర్థులు స్వచ్ఛందంగా ఓట్లు అడిగే ధైర్యం సాహసం ప్రతి గడప ముందు ప్రజలు అందిస్తున్న సం తోషాలతో అక్క చెల్లెల దివ్యలతో ముందుకు సాగు తున్నారని తెలిపారు. చంద్రబాబు మళ్ళీ జిత్తుల మారి మాటలతో దత్తపుత్రుడు ఒకపక్కల బిజెపి పార్టీ మరోపక్కల కూటమిగా ఏర్పడి అరుంధతి సినిమాలోని పశుపతి లాగా అధికారం కోసం గర్జిస్తున్నారన్నారు. రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పుడు ముస్లిఎఱలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించి ముస్లింలు ఆర్థికంగా విద్యాపరంగా ముందుకు సాగనించాలని అప్పట్లోనే మైనార్టీల వైపు ఉన్న ప్రభుత్వమే మా ప్రభుత్వమన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి ప్రాజెక్టులు గాలేరు-నగరి, హంద్రీ-నీవా ఇప్పటికే 80 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాజీ సిఎం కిరణ్ కుమార్‌రెడ్డి తిరిగి ఒక సూట్ కేస్ తీసుకొని వచ్చారని పేర్కొన్నారు. కరోనాలో ఇతను ఎక్కడున్నాడో ఇక్కడి ప్రజలకు తెలియదని చెప్పారు. అలాంటివారు మరోసారి అధికారం కోసం 10 సంవత్సరాల తర్వాత ప్రజల ముందుకు రావడం గమన్నారమన్నారు. మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టిన తనకు రైతుబిడ్డగా ప్రభుత్వ ఉద్యోగిగా తనకు ప్రజల పట్ల పూర్తి విశ్వాసం ఉందని అంతేకాకుండా ప్రజాసేవ చేసేందుకు కోసం తనకు మదనపల్లె అభ్యర్థిగా నియమించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ద్వారకనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజ కిరణ్, ఎపిఎండిసి చైర్‌పర్సన్ షమీమ్ అస్లాం, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాన్‌గుర్తుకు ఓటేయాలని కోరుతున్న జగన్

కాంగ్రెస్ అభ్యర్థులు వీరే

- వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో ఆరు అసెంబ్లీలకు ప్రకటన
- కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్ షర్మిల

వై.ఎస్. షర్మిల
కడప పార్లమెంట్ అభ్యర్థి

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లోని కడప పార్లమెంట్, ఆరు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. మంగళవారం పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల వేంపల్లి మండలం ఇడుపులపాయలోని వైఎస ్ఆర్ ఘాట్ దగ్గర ఐదు పార్లమెంట్, 114 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లు వెల్లడించారు. మిగిలిన స్థానాలకు రెండు, మూడు రోజుల్లో ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు చెప్పారు. వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లో 13 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా బద్వేలు (ఎస్‌సి), రైల్వేకోడూరు (ఎస్‌సి), రాయచోటి, పీలేరు, మదనపల్లె, తంబళ్లపల్లె స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. కడప పార్లమెంట్‌కు వైఎస్.షర్మిల పేరును అధిష్టానం ప్రకటించింది. రాజంపేట పార్లమెంట్‌కు ఎవరి పేరును ప్రకటి ంచలేదు. కడప, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కమలాపురం, పులివెందుల, రాజంపేట అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

బద్వేలు అసెంబ్లీకి ఎన్‌డి.విజయజ్యోతి పేరును అధిష్టానం ప్రకటించింది. ఆమె 2014లో టిడిపి తరపున పోటీ చేసి మూడు వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2019లో టిడిపి టికెట్టు రాకపోవడంతో అప్పుడు ఇండి పెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశారు. సుమారు మూడు వేల ఓట్లు పొందారు. 2009లోనే కాంగ్రెస్ టికెట్‌కు పోటీ పడగా అప్పట్లో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కమలమ్మకు టికెట్ ఇచ్చారు. మళ్లీ ఆమెకు కాంగ్రెస్ టికెట్ రావడం పట్ల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రైల్వేకోడూరు అసెంబ్లీకి గోశాల దేవిని అధిష్టానం ప్రకటించింది. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న ఆమె 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. రాబోయే ఎన్నికలలో విజయం సాధించాలనే ధీమాతో ఆమె రెండోసారి ఎన్నికల బరిలోకి దిగారు. రాయచోటి అసెంబ్లీ అభ్యర్థిగా సీనియర్ నాయకులు షేక్ అల్లాబకష్ పేరును పార్టీ ప్రకటించింది. 35 సంవత్సరాలుగా ఆయన పార్టీలోనే వివిధ రకాల పదవుల్లో పనిచేశారు. ప్రస్తుతం డిసిసి అధ్యక్షులుగా ఆయన పనిచేస్తున్నారు. తంబళ్లపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా ఎం.ఎన్.చంద్రశేఖర్‌రెడ్డిని అధిష్టానం ప్రకటించింది. 2014, 2019 ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓటమిపాలయ్యారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారు. మూడోసారి కూడా ఆయన అవకాశం కల్పించింది. పీలేరు అసెంబ్లీకి ప్రముఖ న్యాయవాది, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డిని అధిష్టానం ప్రకటించింది. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఈయన కాంగ్రెస్ పార్టీలో మండల పార్టీ అధ్యక్షుడిగా, కార్యదర్శిగా పనిచేశారు. తంబళ్లపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కూడా వ్యవహరించారు. మదనపల్లె అసెంబ్లీకి మల్లెల పవన్‌కుమార్‌రెడ్డిని అధిష్టానం ప్రకటించింది. మల్లెల ఫౌండేషన్ పేరుతో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లో వైసిపి టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు. అప్పట్లో ఆయన టికెట్ దక్కలేదు. చివరకు ఆయనకు కాంగ్రెస్ టికెట్ దక్కింది.

(ప్రజాశక్తి-బద్వేలు/రైల్వేకోడూరు/మదనపల్లె/రాయచోటి/పీలేరు/తంబళ్లపల్లె)

ఎన్.డి.విజయజ్యోతి
బద్వేల్

గోశాల దేవి
రైల్వేకోడూరు

షేక్ అల్లాబకాష్
రాయచోటి

ఎం.పవన్‌కుమార్‌రెడ్డి
మదనపల్లె

బి.సోమశేఖర్‌రెడ్డి
పీలేరు



ఎం.ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి
తంబళ్లపల్లె

చిన్నాన్న కోరిక మేరకే ఎంపీగా పోటీ

- పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల

ప్రజాశక్తి - వేంపల్లె/కడప

మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి చిన్నాన ఆకరి కోరిక నన్ను ఎంపీగా చూడాలని ఉండేదని, ఆయన కోరిక మేరకే కడప ఎంపీగా పోటీ చేస్తున్నానని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. మంగళవారం ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో వైఎస్ఆర్ సమాధికి నివాళులర్పించారు. అనంతరం షర్మిల విలేకరులతో మాట్లాడుతూ చిన్నాన్న తనను ఎంపీగా పోటీ చేయమని ఎందుకు చెప్పారో నాకు అర్థం కాలేదని తెలిపారు. ఇవాళ అర్థమైందన్నారు. నా చెల్లి సునీత న్యాయం కోసం గడప గడపకూ తిరుగుతోందని చెప్పారు. అయినా ఆమెకు న్యాయం జరగలేదన్నారు. న్యాయం కోసం ఎక్కని మెట్టు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను హత్యా రాజకీయాలకు విరుద్ధమని చెప్పారు. కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నట్లు చెప్పారు. వైఎస్ఆర్ బిడ్డగా తాను నిలబడుతున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం నాకు సులువైంది కాదని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ నా అనుకున్న వాళ్ళను అందరినీ నాశనం చేశాడని తెలిపారు. హత్యా రాజకీయాలను ప్రోత్సహించాడన్నారు. కడపలో ఎంపీ అభ్యర్థిగా వివేకాను హత్య చేసిన వాళ్ళకే సీట్ ఇచ్చాడని తెలిపారు. అవినాష్‌రెడ్డిని వెనకేసుకు వస్తున్నాడని తెలిపారు. మళ్ళీ అవి నాష్‌రెడ్డికి కడప సీటు ఇవ్వడం తట్టుకోలేక పోయా నన్నారు. ఒక హంతకుడు పార్లమెంట్‌లోకి వెళ కూడదనే పోటీకి సిద్ధమయ్యానన్నారు. రాష్ట్రం అభి వృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలో రావాలని కోరారు. విభజన హామీలు నెరవేరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని చెప్పారు.

వైఎస్ఆర్ సమాధికి నివాళులర్పిస్తున్న షర్మిల, విజయమ్మ, కాంగ్రెస్ నాయకులు

వైఎస్ఆర్‌కు నివాళులర్పించిన షర్మిల

ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలోని తన తండ్రి వైఎస్ఆర్ సమాధి వద్ద పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం హైదరాబాద్ నుండి కడప ఎయిర్ పోర్ట్‌కు ప్రత్యేక విమానంలో వచ్చిన షర్మిలకు కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం షర్మిల కడప ఎయిర్ పోర్ట్ నుండి రోడ్డు మార్గం ద్వారా 3.30 గంటలకు ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. అనంతరం వైఎస్ఆర్ సమాధి వద్దకు తన తల్లి విజయమ్మ, కుమార్తె అంజలితో కలిసి వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వైఎస్ఆర్ సమాధికి నివాళులర్పించి సమీ పంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. కాంగ్రెసు పార్టీ తరపున కడప పార్లమెంటు బరిలో దిగుతున్న షర్మిలను తల్లి విజ యమ్మ విజయం సాధించాలని ప్రార్థన చేసి ఆశీర్వాదం చేశారు. వైఎస్ ఆర్‌కు నివాళులర్పించిన వారిలో మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు, రఘు వీరారెడ్డి, పిసిసి మీడియా చైర్మన్ తుల సిరెడ్డి, జెడి శీలం, జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, నంది క్కోటురు ఎమ్మెల్యే ఆర్థర్, నెల్లూరు డిసిసి అధ్యక్షుడు దేవ నాథ్‌రెడ్డి, పులివెందుల అసెంబ్లీ ఇన్‌ఛార్జి వేలూరు శ్రీనివాసులురెడ్డి, బద్వేలు అభ్యర్థి విజయజ్యోతితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో..

కడప నగరంలోని అమీన్ ఫంక్షన్ ఫ్యాలెస్‌లో మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు సలావుద్దీన్, నజీర్ అహ్మద్, దాదావల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు షర్మిల హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిమ్ నాయకులతో కలిసి ప్రార్థనలు చేశారు. ప్రజలందరికీ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగానికి గౌరవం ఇచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. మతతత్వ పార్టీ అయిన బిజెపిని ఓడిస్తేనే ముస్లిం మైనార్టీలకు, క్రిస్టియన్లకు అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందని అన్నారు. ఈ ఇఫ్తార్ విందుకు కార్యక్రమంలో పిసిసి మీడియా చైర్మన్ తులసి రెడ్డి, జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, సిపిఐ నాయకులు జి. చంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు. అనంతరం కడన నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న జమాయతే పులిమా హింద్ సంస్థ ప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిశారు. వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. సంస్థ ప్రతినిధులు ఆమెను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ప్రార్థనలు చేస్తున్న షర్మిల, ఇండియా వేదిక నాయకులు

వడదెబ్బ పై అవగాహన కల్పించాలి

- డిపిఎంఒ డాక్టర్ రియాజ్ బేగ్

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

వడదెబ్బపై ప్రజలను చైతన్యవంతం చేసి వడదెబ్బ మరణాలను నివారించాలని జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణాధికారి డాక్టర్ రియాజ్ బేగ్ అన్నారు. పట్టణ పరిధిలోని చాకిబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా మొదటి మంగళవారం జరిగే ఆశా డే సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ ఉష్ణోగ్రతకు గురై శరీరంలోని వేడిని నియంత్రించే విధానం విఫలమైతే వడదెబ్బ తగిలే అవకాశం ఉందని దీనివల్ల ప్రాణం పోయే పరిస్థితి కూడా ఏర్పడుతుందన్నారు. అధిక ఉష్ణోగ్రతలో పని చేయడం తద్వారా అలసటకు దారితీస్తుందనిచ దీని ద్వారా కూడా వడదెబ్బ తగిలే అవకాశం ఉందని పేర్కొన్నారు. మానసిక ప్రవర్తన, చెమట, వికారం, వాంతులు, చర్మం ఎర్రబ డడం, శ్వాస, గుండె వేగంగా కొట్టుకోవడం, తలనొప్పి వంటివి వడదెబ్బకు సూచనలని అన్నారు. ఈ లక్షణాలు కనబడితే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని లేదా 108 కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. వడదెబ్బకు చికిత్స చేయకపోతే కీలకమైన అవయవ వైఫల్యం చెందుతుందని జీవ రసాయన విధులు సక్రమంగా పనిచేయవని చెప్పారు.వడదెబ్బ సోకిన సందర్భంలో రోగికి మూర్ఛ, అపస్మారక స్థితి వెళ్లిపోవడం అనంతరం మరణానికి కూడా గురి కావచ్చని అన్నారు. ఈ వడదెబ్బ ఎక్కువగా శిశువులు, పిల్లలు, వృద్ధులు, అధిక శారీరక శ్రమచేసేవారు, ఎండలో ఎక్కువగా బయట తిరిగే వ్యక్తులు గుండె ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులు, బిపి, చక్కెర వ్యాధి, అధికంగా ఔషధాలు వాడే వారిలో వడ దెబ్బ తగిలే అపవకాశం ఉందనిచెప్పారు. వడ దెబ్బ తగిలిన వ్యక్తికి వెంటనే గాలి తగిలేలా నీడకు తీసుకురావాలని, చల్లని నీటితో లేదా ఐస్ ప్యాక్‌లతో నుదురు మెడ శరీర భాగాలకు తుడపలని అన్నారు. ఎండ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్‌లు 24 గంటలు అందుబాటులో ఉండి వచ్చే గర్భిణులకు కాన్పులు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో న్యాక్లిస్ వైద్యాధికారి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, టీవీ లైబ్రరీల ప్రముఖ వైద్యులు, సూపర్వైజర్లు, హెల్త్ సూపర్వైజర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిపిఎంఒ డాక్టర్ రియాజ్‌బేగ్

కిషోర్ కుమార్‌రెడ్డిని గజమాలతో స్వాగతిస్తున్న అభిమానులు

చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారంటీ

- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి 'నల్లారి'

ప్రజాశక్తి-పీలేరు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి విజయం ఖాయమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన పీలేరు మండలం ఎర్రగుంటపల్లి పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామాల్లో రైతులు, ప్రజలు, మహిళలు ఆయనకు పల్లెపల్లెలో గజమాలలు, హారతులు పడుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా నిధులు కోరకుండా తన ఒక్కడి స్వార్థానికి ఐదుకోట్ల మంది రాష్ట్ర ప్రజల భవిషత్తును తాకట్టు పెట్టి, తన అవినీతి పాలనతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేసి ప్రజలకు తీరని ద్రోహం చేశారని పేర్కొన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యపానం నిషేధిస్తామని మహిళలకు మాటిచ్చి, ఏకంగా మద్యంపై రూ.25 వేల కోట్లు అప్పుతెచ్చి, నాసి రకం మద్యంతో ప్రజలను మత్తులోకి దించి వారి జీవితాలతో చెలగాట మాడుతున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అరాచకాలేనని పేర్కొన్నారు. రాష్ట్ర భవిషత్తు, ప్రజా ప్రయోజనాల కోరి టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు కలిసి నడుస్తూ, పేదరిక నిర్మూలన చేసి అందరినీ సంపన్నుల చేయడమే టిడిపి ప్రధాన లక్ష్యమన్నారు.

నేడు టిడిపి ఎన్నికల ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి - రాయచోటి

బుధవారం ఉదయం 9 గంటలకు మాసాపేటలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి రాయచోటి నియోజకవర్గం ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గం ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని టిడిపిఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డితో కలిసి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆలయం దగ్గరకు రాయచోటి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపినాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున హాజరై ప్రచార ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రతిపక్షాలపై రుద్దడం సరికాదు : టిడిపి

ప్రజాశక్తి - రాయచోటి

వృద్ధులకు పింఛన్లు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం ప్రతిపక్షాలపై రుద్దడం సరికాదని టిడిపి నాయకులు సలావుద్దీన్, చెన్నూర్ అన్వర్‌బాషా, శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎస్ఎన్ కాలనీలో టిడిపి కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నా పింఛన్లు ఇవ్వకుండా కావాలనే చంద్రబాబుపై దుష్ప్రచారం చేయడం దారుణమని వాపోయారు. వృద్ధులకు పెన్షన్లు నేటి లోపు ఇంటి ఇంటికి అందజేయాలన్నారు. చంద్రబాబు సిఎం అయ్యాక ప్రతి అవ్వా తాతకు వారి ఇంటి వద్దకు వెళ్లి రూ. 4 వేల అందజేస్తారని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి రాయచోటిలో భూకబ్జాలు ఎక్కువ చేశారన్నారు. రాబోయే రోజులలో ఆయనకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతార న్నారు. సమావేశంలో టిడిపి నాయకులు అల్లాబాకాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

పీలేరులో ఓటరు సహాయ కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-పీలేరు

సాధారణ ఎన్నికలు, 2024లో భాగంగా పీలేరు నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయం (తహశీల్దారు వారి కార్యాలయం) పీలేరులో ఓటరు సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని సహాయ ఎన్నికల అధికారి ఎస్.మహబూబ్‌బాషా చెప్పారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఓటర్లు తమ వివరాలు, పోలింగు కేంద్రాల వివరాలు, ఇతర ఎన్నికల వివరాలను ఇక్కడ తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. టోల్ ఫ్రీ నెంబరు: 18005990163కు కాల్ చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించిన వారిపై ఫిర్యాదులు కూడా చేయడానికి వీలుగా కంట్రోల్ రూమ్ 24 గంటలు తెరవబడి ఉంటుందని తెలియజేశారు. పీలేరు నియోజకవర్గ ఎన్నికల అధికారి, జిల్లా సంయుక్త పరిపాలన అధికారి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, హెచ్ఎస్ఎస్ఎస్ ఎస్‌డిసి రమా ఆదేశాల మేరకు సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమంలో ద్వారా ఎన్నికల భాగస్వామ్యంలో పట్టణంలో ఈ నెల 4వ తేదీ చేపట్టనున్న ఓటు హక్కు అవగాహన భారీ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నుండి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం, పెన్షనర్ల సంక్షేమ సంఘం, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విధార్థులు, స్వయం సహాయక సంఘాలు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, లైన్స్ క్లబ్, వాసవి క్లబ్ మొదలగు సంఘాలు అందరూ పాల్గొంటున్నాయని, ఔత్సాహికులు అందరూ భాగస్వామ్యులై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

అన్ని రంగాల్లో ఫిజిక్స్ ముడిపడి ఉంది

ప్రజాశక్తి-మదనపల్లి

వైద్యం, ఇంజినీరింగ్, అంతరిక్ష పరిశోధన, సివిల్ ఇంజినీరింగ్ తదితర అన్ని రంగాలు ఫిజిక్స్‌తో ముడిపడి ఉన్నాయని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరుకు చెందిన ప్రొఫెసర్ నటరాజన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నానమ్మక డిగ్రీ కళాశాలలో ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ ఆధ్వర్యంలో రెండవ రోజు సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నటరాజన్ మాట్లాడుతూ పరికరాల అనువర్తనాలు కోసం పదార్థాల నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. వైద్య రంగంలో ఎక్స్‌రే కిరణాలు ఎలా ఉపయోగపడతాయి, ఎముకల సాంద్రత వాటిలోని మూలుగ శాతం ఎలా లెక్కించ బడతాయి, ఎముకల్లో చీలికలు పగుళ్ల తెలుసుకోవడానికి ఎక్స్‌కే కిరణాలు ఎలా ఉపయోగపడతాయో విద్యార్థులకు వివరించారు. హయ్యర్ ఎడ్యుకేషన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ బాబు మాట్లాడుతూ గ్లాస్ సిరామిక్స్, అద్దాలు, ఆప్టికల్ లైమినిసెన్స్, ఆప్టికల్ ఫైబర్, సెన్సార్ల గురించి వివరి ంచారు. విద్యార్థులు అధ్యాపకులుమ చెప్పే పాఠాలను పూర్తిగా ఏకగ్రతతో ఆలకించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్.గు రుప్రసాద్, ప్రిన్సిపల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపల్ రాఘవేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్	షహరీ
బుధవారం (సా)	గురువారం (ఉ)
6.31	4.55

వడదెబ్బ నుంచి ప్రజలను కాపాడాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-గాలివీడు

వాతావరణంలో ఎండ వేడిమి పెరిగినందున ప్రజలను చైతన్య వంతులను చేసి వడదెబ్బ మరణాలు జరగకుండా కాపాడుదామని డిఎంహెచ్ఒ డాక్టర్ ఎన్.కొండయ్య వైద్య ఆరోగ్య సిబ్బందికి తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా నెలలో మొదటి మంగళవారం జరిగే ఆశాడే సమావేశాల్లో భాగంగా గాలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న సమా వేశాన్ని డియంహెచ్ఒ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడదెబ్బ గురించి అవగాహన కల్పించారు. ఉష్ణోగ్రతల తాకిడికి గురైన కారణంగా శరీరంలోని వేడిని నియంత్రించే విధానం విఫలమై ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుందని,చాలా వేడియైన వాతావరణం లేదా చురుకైన పనుల వలన కలిగే అధిక వేడిని శరీరం తట్టుకోలేనప్పుడు వడదెబ్బ సంభవిస్తుందని అన్నారు. వడదెబ్బ సమయంలో అధిక ఉష్ణోగ్రతలకు ఎక్కువగా గురికావడం వల్ల వేడి అలసటకు దారితీస్తుందని చెప్పారు. హైపర్ థెర్మియా అంటే సాధారణ శరీర ఉష్ణోగ్రత కంటే ఎక్కువ కలిగించే వేడికి ఎక్కువ కాలం గురికావడం వల్ల శరీర వేడిని నియంత్రించే సామర్థ్యం తీవ్రంగా తగ్గుడమని అన్నారు. హైపర్ థెర్మియాతో పాటు మారిన మానసిక ప్రవర్తన, చెమట, వికారం, వాంతులు, ఎర్రబడిన చర్మం, వేగవంతమైన శ్వాస, అధిక హృదయ స్పందన రేటు లేదా తలనొప్పి వంటివి వడదెబ్బకు సూచి కలని, ఒకవేళ వడదెబ్బగా అనుమానించినట్లయితే, తక్షణ వైద్య సహాయం కొరకు 108 కాల్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఎవరికి ఎక్కువగా ఉంటుందంటే పిల్లలు, వృద్ధులు అధిక శారీరిక శ్రమ చేసే వారిలో లేదా ఎక్కువ గంటలు ఎండకు బయట తిరిగే వ్యక్తులు కొన్ని రకముల గుండె, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న రోగులు బిపి ఔషధాలు, యాంటిడిప్రెసెంట్స్, ఓవర్ ది కౌంటర్ దగ్గు మరియు జలుబు ఔషధాలు వంటి ఔషధాలు ఉపయోగించేవారిలో వడదెబ్బ గురి కావచ్చని తెలిపారు. కండరాల తిమ్మిరి, భారీ చెమట పట్టడం, విపరీతమైన బలహీ నత, తలనొప్పి వాంతి, అధిక హృదయ స్పందన, ముదురు రంగు మూత్రం, పాలిపోయిన చర్మం వడదెబ్బ లక్షణాలుగా గుర్తించాలని తెలి పారు.ఈ లక్షణాల్లో దేనినైనా మీరు అనుమానించినట్లయితే తక్షణ కార్యా చరణ ప్రణాళికను అనుసరించాలని తెలిపారు. రోగిని నీడగా, చల్లగా ఉండే ప్రదేశానికి తరలించాలని తెలిపారు.చుట్టూ గుంపులు గుం పులుగా ఉండకూడదని చల్లని షవర్, చల్లని నీటితో స్పాంజ్, ఐస్ ప్యాక్ లతో నుదురు, మెడ, శరీరాన్ని తడి టవల్ తో తుడవాలని తెలిపారు. వడదెబ్బను నివారించడానికి వదులుగా ఉండే, తేలికపాటి, లేత రంగు దుస్తులను ధరించాలని చల్లని ద్రవాలు తాగలని, నిర్జలీ కరణానికి గురికా కుండా నిరోధించాలని ఆల్కహాల్ తీసుకోవడంతో త్వరగా డీహైడ్రేట్ చేస్తుం దని అన్నారు. దోసకాయ, పుచ్చకాయలు, దానిమ్మ, అరటిపండు వంటి పండ్లను తినాలని చెప్పారు. వదులుగా ఉండే దుస్తులు, టోపీ, సన్ గ్లాసెస్, సన్ స్క్రీన్, సన్ బర్న్ నుంచి మిమ్మల్ని మీరు సంరక్షించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదికారిణి డాక్టర్ రాదా మాధవి, ఎఎన్ఎంలు సుశీలజోతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **కలికిరి:**వడదెబ్బ, వడ గాలులకు గురికాకుండా జాగ్రత్తలు పాటిద్దామని జిల్లా కో–ఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. మంగళవారం మండలంలోని మెడికుర్తి పిహెచ్‌సిలో నిర్వహిస్తున్న ఆశ దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రతలు పెరిగి మెదడు మీద ప్రభావం చూపుతుందని, దీనివలన మెదడు లోని ఉష్ణోగ్రతలు నియంత్రించే కేంద్రం దెబ్బతిని వడదెబ్బకు గురి అవుతారని దీనినే సన్ స్ట్రోక్ అంటారని తెలిపారు. గొడుగు వాడటం, తెలుపు రంగు, పలుచటి చేనేత వస్త్రాలు ధరించడం, తలకు టోపీ లేదా తువ్వాలు కట్టుకొనుట .వేడి గాలులు తగలకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, సిహెచ్ఒ ఇందిర, సబ్ యూనిట్ అధికారి ముజీబ్, పర్యవేక్షకులు హేమలత, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గాలివీడు: మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ కొండయ్య

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : 'మండిపల్లి'

ఇంటింటి ప్రచారంలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రామాపురం

టిడిపి అధ్యక్షులు చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని రాయ చోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని చిట్లురు పంచాయతీలోని చెరువు ముందరపల్లి, కొండవాండ్లపల్లి దళితవాడ, రాఘవరెడ్డిగారిపల్లి, చేనిక్కాయలపల్లి, మజ్జిగ వాండ్లపల్లి, ముసలిరెడ్డి గారిపల్లి, చిట్లురు కస్పా, నారాయణరెడ్డిగారిపల్లి దళిత వాడ గ్రామాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన ముసిరెడ్డిగారిపల్లిలోని గాలివీటి సురేంద్ర నాథ్‌రెడ్డి స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి పార్టీకి అండగా నిలిస్తే నియోజకవర్గమంతా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ప్రజాస్వామ్యంలో భాగంగా ఏపార్టీ నాయకులైనా ప్రచారం చేసుకోవొచ్చునని అధికార దర్పంతో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి టిడిపి నాయ కులను,కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.టిడిపి కార్యకర్తలు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే మీ సమస్యను నా సమస్యగా తీసుకుంటానాని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

40 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలో చేరిక

మండలంలోని చిట్లురు గ్రామంలో రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా చిట్లూరు దళితవాడలో బాలిపోగు చిన్నప్ప ఆధ్వర్యంలో 40 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, మాజీ జడ్‌పిటిసి నాగసు బ్బారెడ్డి, టిడిపి నాయకులు గడికోట భాస్కర్‌రెడ్డి, బాలిశెట్టి చంద్రమౌళి, గాలివీటి సురేంద్రరెడ్డి. చిన్న కృష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, రమేష్ రెడ్డి, ఈశ్వరయ్య, వెంకటరమణ, దర్బార్, చిన్నప్ప నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా : 'దాసిరిపల్లి'

ప్రజాశక్తి-పెద్దమండ్యం

ఒక అవకాశం ఇచ్చి తంబళ్లపల్లి ఎమ్మెల్యే గా గెలిపిస్తే నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా, అన్నిరంగంలో అభివృద్ధి చూపిస్తానని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాసిరిపల్లి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన పెద్దమండ్యం పంచాయతీలో విస్తృతంగా పర్యటించి ఇంటింటికి కరపత్రాలను అందించారు. అనంతరం జయహో బిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా ఏర్పాటు చేసి, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తారని, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా చెరువులకు, కుంటలకు నీరు వచ్చే ఏర్పాటు చేస్తామని అన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో 1300 కోట్లు రోడ్లకు ఖర్చు పెట్టి వేసిన అధికార పార్టీ నాయకుల స్వలాభం కోసం చూసుకున్నారని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి యాబై సంవత్సరాలు నిండిన అర్హులైన బిసిలందరికీ పింఛన్‌ను అందిస్తామని చెప్పారు. చంద్రన్న బీమా ద్వారా పది లక్షలు వర్తిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి పర్వీన్‌తాజ్ మాటాడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి పథకాలన్నీ అమలు చేయలేదని అన్నారు. కార్యక్రమంలో తంబళ్లపల్లి జనసేన అధ్యక్షుడు సాయినాథ్, బిసిసెల్ నాయకులు త్యాగరాజు, బిసి సెల్ ఉపాధ్యక్షులు తులసిధర్‌నాయుడు, ఉమ్మడి అభ్యర్థి జేజేంద్రారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజంపేట బిసి సెల్ అధ్యక్షులు సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దాసిరిపల్లి జయచంద్రారెడ్డి

అడుగంటిన జలాలు.. ఎండుముఖం పట్టిన పంటలు

నాగపట్నం వద్ద వ్యవసాయ బోర్లలో నీరందక ఎండిపోయిన వరి

కూనవారిపల్లె వద్ద ఎండు స్థితిలో ఉన్న అరటి పంట

ప్రజాశక్తి - ఖాజీపేట

గతేడాది ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు కురవక పోవడంతో ప్రస్తుతం తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయి. సాగు, తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు ప్రస్తుతం కనిపిస్తున్నాయి. చెరువులు, కుంటలు, నదుల్లో చుక్క నీరులేదు. భూగర్భ జలాలు పూర్తిగా ఇంకిపోయాయి. గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ మోటర్ల ద్వారా అరకొరగా పంటలు సాగు చేశారు. దిగుబడులు ఆశాజనకంగా ఉండడంతోపాటు రైతులకు మంచి గిట్టుబాటు ధర లభించింది. ఎకరా పొలంలో నాలుగు నుంచి ఐదు పుట్లు ధాన్యం కాపు కొచ్చింది. వరి ధాన్యం పుట్టి (8బస్తాలు) ధర రూ.16,000 నుంచి రూ.20 వేల వరకు కొనసాగింది. ఎలాగో ఖరీఫ్ సీజన్ గట్టెక్కింది. రబీలో కూడా మంచి దిగుబడులు, ధరలు వస్తాయని ఆశించిన రైతులు వరి పంటను ఎక్కువగా సాగు చేశారు. వ్యవసాయ మోటర్ల ద్వారా పంటలు సాగు చేసుకోవచ్చన్న రైతు ఆశలు ఆవిరి అయ్యాయి. భూగర్భ జలాలు ఇంకిపోవడంతో మోటర్లలో చుక్క నీరు లేకపోవడం వల్ల సాగు చేసిన పంటలు ఎండు దశకు చేరుకున్నాయి. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతు కల్లెదుటే చేతికొచ్చిన పంట ఎండిపోవడంతో రైతు కన్నీరు మున్నీరవుతున్నాడు. మండలం వ్యాప్తంగా నవారిపల్లె, నాగపట్నం, కొత్తపేట, బి.కొత్తపల్లె, నాగసానిపల్లె, తవ్వారుపల్లె తదితర గ్రామాల్లో పంటలు పూర్తిగా ఎండు దశకు చేరుకున్నాయి. వరి, అరటి, వేరుశనగ, నువ్వు వంటి పంటలు సాగు చేశారు. వ్యవసాయ మోటర్లలో జలాలు ఇంకిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

వైభవం.. శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండల కేంద్రమైన సింహాద్రిపురంలోని నూతన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. అనంతపురానికి చెందిన బాలాజీ శర్మ బృందంచే కల్యాణం జరిపిం చారు. 41 రోజులు మండల ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, స్వామి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిం చారు. అన్నప్రసాద వినియోగం చేపట్టారు. సాయంత్రం స్వామివార్లను ప్రత్యేక అలంకరణతో గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ప్రయివేట్ పాఠశాలలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

గత నెల 17వ తేదీ నుండి ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నా.. జిల్లాలో ఉన్న ప్రయివేట్ పాఠశాలలు ఇంత వరకు దాన్ని ఆచరణలో చూపడం లేదని ప్రయివేట్ టీచర్స్, లెక్చరర్స్ సంఘ రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలైన శ్రీ చైతన్య, నారాయణ, భాష్యంలో ఉదయం స్కూల్ నిర్వహించి, మధ్యాహ్నం నుండి సాయంత్రం 6గంటల వరకు అడ్మిషన్ల నిమిత్తం నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇది చట్టవిరుద్దమైన చర్య అని తెలిసినప్పటికీ విద్యాధికారులు స్పందించడం లేదన్నారు. సోమవారం కృష్ణాజిల్లా నందిగామలో స్వరూపరాణి అను టీచర్ మండుటెండలో ప్రచారం నిర్వహిస్తూ వడదెబ్బతగిలి మృతి చెందారన్నారు. ఇందుకు యాజమాన్యం, విద్యాశాఖాధి కారులు బాధ్యత వహించాలన్నారు. మరోవైపు బడ్జెట్ స్కూల్స్ అని చెప్పుకునేవారు మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పిల్లలకు స్టడీ అవర్స్ పెట్టి అటు విద్యార్థులకు అందులో పనిచేసే ప్రయివేట్ టీచర్లుకు ద్రోహం చేస్తున్నారన్నారు. తమ చావులకు బాధ్యత వహించని యాజమాన్యాలకు తమ ద్వారా చట్టవిరుద్ధమైన ప్రచారం నిర్వహించుకునే హక్కు వారికి లేదన్నారు. అధికారులు స్పందించాలని రాజుకోరారు.

స్పీడ్ బ్రేకర్ల వద్ద సూచికలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - మైదుకూరు

పట్టణంలోని సరస్వతిపేట నుండి నాలుగు రోడ్ల మీదుగా నంద్యాల హైవే రోడ్డు వరకు ఉన్న స్పీడ్ బ్రేకర్ల వద్ద ఆర్అండ్‌బి అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా రైతు సేవా సమితి అధ్యక్షుడు ఎవి రమణ కోరారు. స్పీడ్ బ్రేకర్ల వద్ద తెల్లని గీతలు, రెడ్ సిగ్నల్స్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు ప్రమాదాలు, ఇబ్బందులకు గురవు తున్నాంన్నారని అన్నారు. రోడ్డు ప్రమాదంలో చాలా మంది గాయపడుతున్నారని అన్నారు. ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. స్పీడ్ బ్రేకర్లు సూచించే విధంగా ఆర్అండ్‌బి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆ మేరకు మంగళవారం ప్రొద్దుటూరు ఆర్అండ్‌బి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎలాంటి పనులు చేయలేమని చెప్పారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రామ్మోహన్, వెంకటేశ్వర్లు, నాగరాజు, షామీర్, డిఆర్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ జవహర్‌బాబు

గర్భిణులకు వైద్య పరీక్షలు తప్పనిసరి

ప్రజాశక్తి-కలకడ

గర్భిణులకు వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని ఎర్రకోటపల్లి వైద్యాధికారి జవహర్‌బాబు పేర్కొ న్నారు. మంగళవారం మండలంలోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జవహర్ మాట్లాడుతూ గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మూడవ నెల నుంచి కాన్పు అయ్యే వరకు సకాలంలో అన్ని పరీక్షలు చేయించుకొని వైద్యుల పర్యవేక్షనలో ఉండా లని తెలిపారు. తల్లీబిడ్డ సంరక్షణ బాధ్యతలు ఆశలు, ఆరోగ్య కార్యకర్తలపై ఉందని, గర్భిణులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు అందించాలన్నారు. ఆర్‌సి హెచ్.పోర్టల్‌లో మాతాశిశు సంరక్షణ సేవలు పొందుపరచాలని, గత సంవత్సరంలో సర్వీసులు మిగిలిపోయి ఉంటే ఏప్రిల్ మొదటి వారంలో పూర్తి చేయాలని తెలిపారు. అడల్ట్ బిసిజి సర్వే ఇంకా మిగిలిపోయి ఉందని సర్వేను పూర్తి చేయాలని అడల్ట్ బిసిజి వ్యాక్సిన్ ఈ నెలలో లాంచ్ అవుతుందని అన్నారు. ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందువల్ల ప్రతిరోజు డైలీ రిపోర్టు తహశీల్దార్ కార్యాలయానికి హీట్ వే సర్వే రిపోర్టు పంపాలని సన్ స్ట్రోక్ జాగ్రత్తలు గ్రామ ప్రజలకు విరివిగా తెలియపరచాలని అన్నారు. వేసవి తాకిడి తట్టుకునే పరికరాలను తీసుకెళ్లాలని, చేతి రుమాల, తలకు క్యాప్, టవల్ గొడుగు కావల సినంత మజ్జిగ, నీరు తీసుకొని వెళ్లాలని వైద్యాధికారి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జి.జయ రామయ్య, పిహెచ్ఎన్ కె.సుబ్బరత్న, హెల్త్ సూపర్వైజర్స్ ఎం.వెంకటే శ్వరరావు, బి.రెడ్డమ్మ ల్యాబ్ టెక్నీషియన్ షేక్.జమీల్‌అహ్మద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవోదయకు ఎంపికైన శాంతినికేతన్ విద్యార్థులు

ప్రజాశక్తి-పుల్లంపేట

వివేక్

కార్తీక్

మండల కేంద్రంలోని శ్రీ శాంతినికేతన్ హైస్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న ఇద్దరు విద్యార్థులు నవోదయకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన సి.వివేక్, జి.కార్తీక్ నవోదయకు ఎంపికయ్యారని, ప్రతి సంవత్సరం తమ పాఠశాల నుంచి ఇద్దరు లేక ముగ్గురు విద్యార్థులు నవోదయకు ఎంపిక అవుతూనే ఉన్నారని చెప్పారు. విద్యార్థులు నవోదయకు ఎంపిక అవ్వడం పట్ల ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని ప్రిన్సిపల్ అభినందించారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిడిఒ రామకృష్ణ

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కలికిరి

మండల కేంద్రంలో ఎంపిడిఒ రామకృష్ణ ఆధ్వర్యంలో కలికిరి మేజర్ పంచాయతీ ఇఒ గురుమోహన్ చలివేంద్రం కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలని సదుద్దేశంతో పలు ప్రాంతాల్లో చలివేంద్రా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మారుమూల గ్రామాల నుంచి వచ్చే ప్రజలు దాహార్తిని తీసుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కేంద్ర బలగాలతో కలిసి కవాతులో పాల్గొన్న ఎస్ఐ రమేష్‌బాబు

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

ప్రజాశక్తి-చిన్నమండెం

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించు కోవాలని ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. ప్రజల్లో ధైర్యం నింపేందుకు కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

తొమ్మిది మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

నగర పంచాయితీ పరిధిలోని 6వ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న తొమ్మిది మంది వాలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. ఆ మేరకు మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్యకు తన కార్యాలయంలో వాలంటీర్లు రాజీనామా ప్రతులను అందజేశారు. రాజీనామా చేసిన వారిలో కళ్యాణి, గౌసియా, భాను, అరుణ కుమారి, లక్ష్మి దేవి, రాజేశ్వరి, అపర్ణ, షబానా, కుమారి ఉన్నారు.

సిఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

పులివెందుల రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, మళ్లీ ఆయననే సిఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చిన్నప్ప తెలిపారు. మంగళవారం వారు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కిషోర్, వీర, నాయకులు ఉన్నారు.

మహారాజశ్రీ రాజంపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు నందు

E.P.NO: 30/2023 In O.S No: 175/2013

కొమ్మన పాలకొండయ్య.

...పిటిషనరు/డి. హెచ్ఆర్.

వర్సెస్

పబ్బులేటి శ్రావణి W/o బొమ్మిశెట్టి మల్లికార్జున, బురుసుకాడ రెడ్డివారిపల్లి గ్రామం, H/o వడ్లపల్లి, తిమ్మసముద్రం పోస్ట్, సుండుపల్లి మండలం, అన్నమయ్య జిల్లా.

...రెస్పాండెంట్ నెం.3/జె.డిఆర్.3

నోటీసు

పిటీషనరు, రెస్పాండెంట్ నెం.3 అయిన నీపై E.P. అమౌంట్‌ను అటాచ్మెంట్ కోరుతూ పై కోర్టు నందు పై కేసు దాఖలు చేసివున్నారు. మీ హాజరు నిమిత్తం పై కోర్టు నందు 15.04.2024 తేదీన వాయిదా వున్నది. కావున మీరు 15.04.2024 తేదీన పై కోర్టు నందు ఉదయం 10.30 గంటలకు మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనంతట పరోక్షమందు తీర్మాణించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్//

పి. సురేష్ కుమార్

పిటిషనర్ తరపు న్యాయవాది

రాజంపేట.

సుండుపల్లి: ఎంపిడిఒకు వినతిపత్రం అందిస్తున్న టిడిపి నాయకులు

పేదల కడుపు కొట్టకండి : టిడిపి

ప్రజాశక్తి-సుండుపల్లి

మండలంలో ఉన్న వితంతువు వృద్ధాప్య, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి నాయకులు రెడ్డెప్ప ఆధ్వర్యంలో మంగళవారం ఎంపిడిఒకు వినతిపత్రం అందించారు. ఒకటవ తేదీనే పింఛన్లను అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఎందుకు పింఛన్లను మంజూరు చేయలేదని అన్నారు. ఎన్నికల కమిషన్ వాలంటీర్లను పక్కనపెట్టమని చెప్పిందని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సమయానికి పింఛన్ల అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శివకుమార్ నాయుడు, చంద్రమౌళి, శనిశెట్టిపల్లి చెందిన సుబ్బరామంలు పాల్గొన్నారు. **రామాపురం :** వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులకు వారి ఇంటికి వద్దకే వచ్చి పింఛన్లను పంపిణీ చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజులు ఖాదర్‌బాషా, రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు గడికోటవిజయభాస్కర్‌రెడ్డి ఎంపిడిఒ మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ఆదేశాల మేరకు వాలంటీర్లతో పింఛన్లను పంపిణీ చేయకుండా సచివాల సిబ్బందితో పంపిణీ చేయించాలని కోరారు. **ములకలచెరువు :** మండలంలోని వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లను సచివాలయ ఉద్యోగులచే వెంటనే పంపిణీ చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు పాలగిరి సిద్ద డిమాండ్ చేశారు. మంగళవారం టిడిపి అభ్యర్థి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఆయన టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎంపిడిఒ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని తమ చేతగానితనాన్ని ప్రతిపక్ష పార్టీలపై నిందలు వేయడం తగదని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సాధికార కన్వీనర్ కేశవులు, నాయకులు తంబాల, శివన్న, భరత్ రెడ్డి, బషీర్, చంద్రశేఖర్, జి. శివన్న, కే సుభాన్, శుభహన్, రంగప్పనాయుడు, సోము, గాండ్లరెడ్డి, కుళ్లాయప్ప, శివన్న, కోనేటి ఉమా శంకర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

జీవిత నైపుణ్యాలపై అవగాహన

ప్రజాశక్తి-నందలూరు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శంకర్

తిరుపతి శ్రీ వేంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలోని ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జీవితం నైపుణ్యంతో పాటు నేటి యువతకు అవసరమైన విషయాల గురించి అవగాహన కల్పించినట్లు నందలూరు చెందిన రాజంపేట స్పెషల్ జ్యుడిషల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ తిరుపతి శ్రీవేంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో జీవిత నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం తోపాటు, వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ తారకేశ్వర్, గణిత శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.

సిద్ధం సభకు తరలి వెళ్లిన వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి-కలికిరి

మదనపల్లిలో జరుగుతున్న సిద్ధం సభకు కలికిరి నుంచి అధిక సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సిద్ధం బస్సు యాత్ర మంగ ళవారం అంగళ్లకు ప్రవేశించి మదనపల్లికి చేరుకుంది. సిద్ధం సభను విజయ వంతం చేయడానికి కలికిరి నుంచి వైసిపి నాయకులు, ముస్లిం మైనారిటీ నాయ కులు అధిక సంఖ్యలో తమ వాహనాల్లో మదనపల్లికి చేరుకున్నారు .**కలకడ**: మేమంతా సిద్ధం సభకు మండల కేంద్రమైన కలకడ ముస్లిం సోదరులు బయ లుదేరారు. మదనపల్లిలో జరిగే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్వహించనున్న మేమంతా సిద్ధం సభకు మండలంలోని ముస్లిం సోదరులు బయలుదేరినట్లు తెలి పారు. మదనపల్లికి బయలుదేరిన వారిలో మస్తాన్‌అహ్మద్, షకీల్‌అహ్మద్ పాల్గొన్నారు.

పట్టాలు అందుకున్న విద్యార్థులతో అధినేత వెంకటేశ్వర్లు

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

-ఎవిఆర్ విద్యా సంస్థల అధినేత వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యార్థులను అన్ని రంగాలలో రాణించేలా ప్రోత్సహించాలని ఎవిఆర్ విద్యాసంస్థల అధినేత ఎ.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం నగరంలోని గురుకుల్ విద్యపీఠ్ ప్రాంగణంలో యుకెజి నుంచి 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను విద్యుతో పాటు క్రీడలలో, సాంస్కృతిక కార్యక్రమాలలో రాణించే విధంగా తీర్చిది ద్దుతు న్నామని పేర్కొన్నారు. మంచి మార్కులతో విజయాలను అందుకుంటు న్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను, ధ్రువీకరణ పత్రా లను అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎ.వీరకుమారి , సిఇఒలు ఎఎల్. వివేకానంద, పల్లవి, ప్రిన్సిపల్ మునిచంద్ర, వైస్ ప్రిన్సిపల్ నరసింహ, క్యాంపస్ ఇంచార్జ్ సర్వే శ్వర్‌రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్టవిరుద్ధం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

లింగ నిర్ధారణ చట్టవిరుద్ధమని, ఆ పరీక్షలు చేసిన వారికి, చేయించిన వారికి, అందుకు సహకరించిన వారికి చట్టప్రకారం శిక్షలు తప్పవని డాక్టర నల్ల బల్లి హిమబిందు హెచ్చరించారు. సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప మెం ట్ సొసైటీ (సిర్డ్స్) ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని వైయంఆర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో పిసిపియన్‌డిటి చట్టం 1994పై అవగాహన సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కూతురంటే భా రం కాదన్నారు. ఆడ, మగ పిల్లలిద్దరూ ఒక్కటేనని తెలిపారు. గర్భస్రావం తల్లి ప్రాణానికి హానికరమన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

భారీగా వైసిపి నుంచి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని పలు గ్రామాల నుంచి వైసిపి కార్యకర్తలు మంగళవారం టిడిపిలో చేరారు. కడప టిడిపి పార్లమెంట్ అభ్యర్థి భూపేష్‌రెడ్డి, పులివెందుల ఎమ్మె ల్యే అభ్యర్థి బీటెక్ రవి ఆధ్వర్యంలో సింహాద్రిపురంలోని పార్టీ కార్యాల యంలో చేరారు. వీరికి నాయ కులు పార్టీ కండువా చేసి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చాక రాక్షస పాలన నడుస్తోందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుం దన్నారు. టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని కోరారు. అనంతరం అహోబిలం, సుంకేసుల, అంకాలమ్మ గూడూరు, కోరగుంటపల్లి, సింహాద్రిపురం గ్రామాల వైసిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. చేరినవారిలో సుంకేసుల గ్రామానికి చెందిన పల్లెటి నాగభూషణరెడ్డి, గజ్జల మోహన్‌రెడ్డి, చవ్వ రంగారెడ్డి, కేశవరెడ్డి, చవ్వ రవీంద్రనాథ్‌రెడ్డి, వీరాపురం గోవర్ధన, ఓబులాపురం కృష్ణయ్య పాల్గొన్నారు.